ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ చింతలపల్లి తిరుపతిరెడ్డి S/o. రవీందర్‌రెడ్డి, R/o. లక్ష్మీపూర్ H/o. తాడూరు గ్రామం, తంగళపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన కూలిన ఇల్లు H.No. 2-99 మరియు దీని యొక్క ఖాళీ స్థలం మొత్తం విస్తీర్ణం: 305. చ.గజాలు, లక్ష్మీపూర్ H/o. తాడూరు గ్రామం తంగళపల్లి మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 22-09-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల. జి|| రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ బుక్య నీలిమ, W/o. బుక్య తిరుపతి, R/o. చింతామణితండ H/o. మానల గ్రామం, రుద్రంగి మండలం, రాజన్న సిరిసిల్ల గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన గూన ఇల్లు H.No. 6-28 మరియు దీని యొక్క ఖాళీ స్థలం మొత్తం విస్తీర్ణం: 242.08 చ.గజాలు, చింతామణితండ H/o. మానల గ్రామం రుద్రంగి మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 22-09-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల. జి|| రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ బుర్ర లక్ష్మీరాజం, S/o. పర్షరాములు@పర్షరాము, R/o. బొల్లారం గ్రామం వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించు చున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన గూన ఇల్లు H.No. 1-77/3 మరియు దీని యొక్క ఖాళీ స్థలం మొత్తం విస్తీర్ణం: 326.40 చ.గజాలు, దీని యొక్క సర్వేనంబర్ 7, బొల్లారం గ్రామం వేములవాడ మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 22-09-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల. జి|| రాజన్న సిరిసిల్ల.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.

NT-331774-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

అక్టోబర్ 3 నుంచి రాజన్న ఆలయంలో దేవీ నవరాత్రోత్సవాలు

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 22 : ఆశ్వీయుజ శుద్ధ ప్రతిపద గురువారం 3 వ నుంచి ఆశ్వీయుజ దశమి శనివారం12 వరకు వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో శరన్నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఆలయ అధికారులు వెల్లడించారు. ఆ రోజుల్లో ప్రతి రోజూ ఆలయంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అర్చకులు పేర్కొన్నారు. 11 న రాత్రి తెప్పోత్సవం ఉంటుందని అధికారులు వెల్లడించారు. విజయదశమిరోజున ఉదయం ఆయుధపూజ, మధ్యాహ్నం ధ్వజావరోహణం, మహలక్ష్మి అవతారం, గజవాహనం, నవరాత్రోత్సవాల్లో ప్రతిరోజూ రాత్రి ఉత్సవమూర్తులను పెద్దసేవపై పురవీధులగుండా భక్తుల దర్శనార్థం ఊరేగిస్తారని, సాయంత్రం స్వామి వారి శమీయాత్ర నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

తంగళ్లపల్లి ఎస్ఐగా రామ్మోహన్ బాధ్యతల స్వీకరణ

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 22: తంగళ్లపల్లి ఎస్ఐగా రామ్మోహన్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ సుధాకర్ సీసీఎస్‌కు బదిలీ అయిన విషయం తెలిసిందే. గంభీరావుపేటలో పనిచేస్తున్న రామ్మోహన్‌ను తంగళ్లపల్లికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామ్మోహన్‌ను ఏఎస్ఐ, హెడ్‌కానిస్టేబుళ్లు, సిబ్బంది, పలువురు నేతలు కలిసి అభినందించారు.

దరఖాస్తుల ఆహ్వానం

కోనరావుపేట, సెప్టెంబర్ 22: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో తాత్కాలిక ప్రాతిపదికన టీచర్ల భర్తీకి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వనపర్తి మల్లేశం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీజీటీ తెలుగు, పీజీటీ మ్యాథ్స్, పీజీటీ కెమిస్ట్రీ ఖాళీలకు అర్హులైన వారు ఈనెల 24వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 25న డెమోను నిర్వహిస్తామని వెల్లడించారు.

అప్పుల ఊబిలో సిరిసిల్ల బల్దియా

- ప్రగతి ఆగింది.. ఆర్థిక భారమయ్యింది
- సర్కారు నిధులు రాక.. జీతాలు ఇవ్వలేక సతమతం
- పారిశుద్ధ్యం అస్తవ్యస్తం.. బైపాస్ రోడ్‌లో వెలగని వీధిదీపాలు

సిరిసిల్ల మున్సిపాల్టీ కార్యాలయం

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 22 (నమస్తే తెలంగాణ) : ఆదాయం బారెడు.. ఖర్చు మూరెడు అన్న చందంగా మారింది సిరిసిల్ల బల్దియా పరిస్థితి. పేరుకు ద్వితీయ శ్రేణి మున్సిపాల్టీ. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి. వీధి దీపాల విద్యుత్ బిల్లులు చెల్లించలేక, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులివ్వక సిరిసిల్ల పట్టణ ప్రగతి ఆగిపోయింది. గత కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలతో అభివృద్ధిలో పరుగులు పెట్టిన పల్లె, పట్టణ ప్రగతికి కొత్త సర్కారు రాకతో బ్రేక్ పడింది. పారిశుద్ధ్యం అస్తవ్యస్తమైంది. పట్టణ ప్రగతి పథకం కింద మున్సిపాల్టీలకు ప్రతినెలా రావాల్సిన నిధులను ఎనిమిది నెలలుగా నిలిపివేసింది. దీంతో అభివృద్ధి పనులు నిలిచిపోవడంతోపాటు కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు, పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలు ఇవ్వలేని దుస్థితి నెలకొంది. వీధిదీపాల విద్యుత్ బిల్లుల బకాయిలు రూ.5 కోట్లకు చేరాయి. సిరిసిల్ల పట్టణ మెడలో నెక్లెస్‌గా, విద్యుద్దీపాల కాంతిలో మిలమిలా మెరువాల్సిన బైపాస్‌రోడ్లు అంధకారమయ్యాయి. తరచూ రోడ్డు ప్రమాదాలతో ప్రయాణికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. అయినా సర్కారు మొద్దు నిద్ర వీడడం లేదని, మనుషుల ప్రాణాలకు విలువ లేదంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఎందుకీ పరిస్థితి?

39 వార్డులు. సుమారు 80 వేల జనాభా ఉన్న సిరిసిల్ల మున్సిపాల్టీకి ప్రతినెలా రూ.80లక్షల ఆదాయం వస్తుంది. ఉద్యోగులు, పారిశుద్ధ్య సిబ్బంది జీతాలు, వివిధ ఖర్చులు మొత్తం కలిపి రూ.కోటీ 30లక్షల ఖర్చవుతుంది. ఆదాయం తక్కువ ఖర్చు ఎక్కువ అయ్యింది. గతంలో భూముల రిజిస్ట్రేషన్లు, పేరుమార్పిడి, ఇతరత్రా ఫీజుల ద్వారా ఆదాయం వచ్చేది. అన్ని మీసేవా ద్వారా ఆన్‌లైన్ చేయడం వల్ల వచ్చే ఫీజులన్నీ నేరుగా రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలోకి వెళ్తున్నాయి. మున్సిపాల్టీకి రావాల్సిన ఆదాయం తగ్గింది. పట్టణ ప్రగతి పథకం కింద ప్రతినెలా రాష్ట్ర ప్రభుత్వం రూ.32లక్షలు, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.32 లక్షలు కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చేవి. ఆరు నెలలుగా నయా పైసా రావడం లేదు. ఖర్చులు పెరిగడం, ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు రాకపోవడంతో ఉద్యోగుల జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. సిరిసిల్ల మున్సిపాల్టీలో మొత్తం 350 మంది ఉద్యోగుల్లో 254 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు. పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలు చెల్లించారు. ఇరవై రోజులు గడుస్తున్నా ఉద్యోగులకు మాత్రం వేతనాలివ్వలేదు. రాష్ట్ర సర్కారు పైసా ఇవ్వకపోవడంతో మున్సిపాల్టీ పాలన ప్రశ్నార్థకంగా మారింది.

విద్యుత్ దీపాలకు రూ.40 లక్షలు

సిరిసిల్ల పట్టణంలో కొత్తగా నిర్మించిన రెండో బైపాస్‌రోడ్డు పొడవు 11కిలోమీటర్లు. మొదటి బైపాస్‌రోడ్డు 4కిలోమీటర్లు. నాలుగు వరసలున్న ఈ రోడ్డును ఇటీవలే ఆరు వరుసలకు విస్తరించారు. రెండు బైపాస్ రోడ్లు కూడా ఆరు వరసల రహదారులకు విస్తరించారు. మొత్తం 15 కిలోమీడర్లు పొడవున్న ఈరోడ్లపై విద్యుత్ స్తంభాలు, లైట్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. అందుకు సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థకు రూ.42 లక్షలు చెల్లించాల్సి ఉంది. మొదటి బైపాస్‌రోడ్డులో కొత్తగా రెండు ట్రాన్స్‌ఫార్మర్లు, రెండో బైపాస్ రోడ్డులో ఆరు ట్రాన్స్‌ఫార్మర్లు వేయాల్సి ఉంది. అందుకయ్యే ఖర్చు మున్సిపాల్టీ భరించే పరిస్థితి లేదు. ఎందుకంటే 39వార్డుల్లోని వీధి దీపాల బిల్లుల బకాయిలే రూ.5 కోట్లున్నాయి. వీటి పైసలు కూడా ప్రభుత్వం ఇవ్వలేదు. రహదారులపై విద్యుద్దీపాలు పెట్టి నెలలు గడుస్తున్నా ఇంత వరకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. ఈ రెండు రహదారులపై ట్రాఫిక్ బాగా పెరిగింది. పెద్ద బోనాల, కోనరావుపేట, నిజామాబాద్ జిల్లా, కామారెడ్డి ప్రధాన రహదారి రెండో బైపాస్, కొలనూరు, పెద్దబోనాల చౌరస్తాల్లో వీధిదీపాలు లేకపోవడంతో చీకట్లో వచ్చే వాహనాలతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. రాత్రి వేళలో రోడ్డుపై ప్రయాణంపై వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోతున్నారు. విద్యుత్ దీపాల కోసం సెస్‌కు చెల్లించాల్సిన రూ.42 లక్షలు కలెక్టర్ నిధులు నుంచి ఇవ్వాలని అడిగినా స్పందన లేదని చెబుతున్నారు.

సర్కారు నుంచి నిధులు రావడం లేదు

గత ఆరునెలలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నయాపైసా రావడం లేదు. ఆదాయం తక్కువ, ఖర్చు ఎక్కువ ఉన్నందున ఆర్థిక భారమైంది. జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. రెండు బైపాస్ రోడ్లపైన విద్యుద్దీపాలకు కేవలం కనెక్షన్ ఇవ్వాల్సి ఉంది. వీటికి ట్రాన్స్‌ఫార్మర్ల కోసం సెస్‌కు రూ.42 లక్షలు మున్సిపాల్టీ చెల్లించాలి. పైసలు లేనందున కలెక్టర్ నిధుల నుంచి ఇవ్వాలని కోరాం. కలెక్టర్ కనికరించి నిధులు ఇస్తాడని ఆశిస్తున్నాం. పట్టణ ప్రగతి కింద ఇవ్వాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం తొందరగా ఇస్తే ఆర్థిక ఇబ్బందులు తీరుతాయి.

-జిందం కళ, మున్సిపల్ చైర్మన్

అన్నపూర్ణకు కొనసాగుతున్న కాళేశ్వరం జలాలు

అన్నపూర్ణ ప్రాజెక్టులోకి కాళేశ్వరం నీటిని ఎత్తిపోస్తున్న బాహుబలి మోటర్లు

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 22 : మండలంలోని అనంతగిరి గ్రామ శివారులోని అన్నపూర్ణ ప్రాజెక్టుకు కాళేశ్వరం జలాలు ఆదివారం బాహుబలి మోటర్ల ద్వారా రోజుకు 3,200 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోస్తున్నట్లు ఏఈ సమరసేన తెలిపారు. రాజరాజేశ్వర జలాశయం నుంచి గ్రావిటీ కెనాల్ ద్వారా తిప్పాపూర్ పంపహౌస్‌లోకి గోదావరి జలాలు రాగా బాహుబలి మోటర్ల ద్వారా అన్నపూర్ణలోకి ఎత్తిపోస్తున్నారు. ఈ ప్రాజెక్టులో 2.98 టీఎంసీ నీరు నిలువ ఉండగా సిద్దిపేట జిల్లాలోని రంగనాయకసాగర్‌కు గ్రావిటీ కెనాల్ ద్వారా 3,300 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

జ్యోతిష్యుడు వేణుగోపాలచారికి సత్కారం

వేణుగోపాలచారిని జ్ఞాపికతో సత్కరిస్తున్న అంతర్జాతీయ హిందూ దేవాలయాలు,ఆధ్యాత్మిక జ్యోతిష్యుల సంక్షేమ సంఘ చైర్మన్ విశ్వనాథన్

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 22: అరుణాచలంలో ఆదివారం జరిగిన అంతర్జాతీయ హిందూ దేవాలయాలు, అధ్యాత్మిక జ్యోతిష్యం, అంతర్జాతీయ జ్యోతిష్యులు, పూజారుల కాన్ఫరెన్స్-2024 అవార్డు వేడుకలో తంగళ్లపల్లి మండలం బస్వాపూర్‌కు చెందిన జ్యోతిష్యుడు శ్రీరామోజు వేణుగోపాలచారిని అవార్డుతో సత్కరించారు. ఆస్ట్రో గురుస్వామి నరసింహ బంకర్, ఆస్ట్రో చైర్మన్ డాక్టర్ జే విశ్వనాథ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పౌరోహిత సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ కారంపొడి కృష్ణమాచార్యులు సమక్షంలో సభ జరిగింది. ఈ సభకు వేణుగోపాలారితోపాటు వేములవాడకు చెందిన వేములవాడ రాజశేఖర్‌శాస్త్రి పలు జిల్లాల జ్యోతిష్యులు, పూజారులు హాజరయ్యారు. ఈసందర్భంగా జ్యోతిష్యుడు శ్రీరామోజు వేణుగోపాలచారికి అవార్డుతోపాటు జ్ఞాపికను అందించి, ఘనంగా సత్కరించారు. అరుణాచలంలో జరిగిన కాన్ఫరెన్స్‌లో పాల్గొనడం సంతోషంగా ఉందని, అరుణాచల క్షేత్రంలో అవార్డు స్వీకరించడం మరిచిపోలేని అనుభూతినిచ్చిందని వేణుగోపాలచారి తెలిపారు. ఈసందర్భంగా వేణుగోపాలచారిని జ్యోతిష్యులు, పూజారులు, పౌరోహితులు అభినందించారు.

మద్యం మత్తులో విద్యుత్ సరఫరా నిలిపివేత

- బావుసాయిపేట విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్ వీరంగం

మత్తులో ఉన్న ఆపరేటర్ పాషా

కోనరావుపేట, సెప్టెంబర్ 22: మద్యం మత్తులో విద్యుత్ ఆపరేటర్ వీరంగం సృష్టించాడు. పూర్తిగా మద్యం మత్తులో మునిగిపోయి కరెంటు సరఫరాను నిలిపివేశాడు. వివరాల్లోకి వెళితే, కోనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామంలో ఉన్న సబ్‌స్టేషన్‌లో పాషా అనే వ్యక్తి ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఈక్రమంలో గోవిందరావుపేట తండాకు ఉన్నట్టుండి కరెంటు సరఫరా నిలిచిపోయింది. దీంతో తండాకు చెందిన మాజీ ప్రజాప్రతినిధి జగన్‌నాయక్ స్థానిక హెల్పర్ సాయికి ఫోన్ చేయగా సదరు వ్యక్తి అందుబాటులో లేనని తెలిపాడు. అయితే సదరు హెల్పర్ గ్రామంలో ఉన్న ఓ వ్యక్తిని సమస్య పరిష్కరించమని పంపించాడు. కానీ సదరు వ్యక్తికి కరెంటు పని సక్రమంగా రాకపోవడంతో సబ్‌స్టేషన్‌లో ఇష్టం వచ్చినట్లు మరమ్మతులు చేశాడు. దీంతో సమస్య పరిష్కారం కాలేదు. దీంతో నేరుగా జగన్ నాయక్ సబ్‌స్టేషన్‌కు వెళ్లాడు. ఈ క్రమంలో మద్యం మత్తులో ఆపరేటన్‌ను చూసి ఆశ్చర్యపోయాడు. కరెంటు సరఫరా ఎందుకు నిలిచిపోయిందని అడుగగా సరైన సమాధానం చెప్పలేదు. ఇదిలా ఉండగా సబ్‌స్టేషన్ కొన్ని రోజులుగా మద్యానికి అడ్డాగా మారిందని గ్రామస్తులు సైతం తెలిపారు. మద్యం మత్తులో ఆపరేటర్ పనిచేస్తే విద్యుత్ సరఫరాలో ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇదంతా జరుగుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆపరేటర్‌పై చర్యలు తీసుకోవడంతోపాటు సమస్య పునరావృతం కాకుండా చూడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

బస్సు డ్రైవర్ విధులకు ఆటంకం ఒకరిపై కేసు నమోదు

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 22 : మండల కేంద్రం నుంచి ఉదయం 3 గంటలకు హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసి బస్సును తన ఇంటి ముందు కుటుంబ సభ్యులు ఎక్కే వరకు ఆపలేదని డ్రైవర్ విధులకు ఆటంకం కలిగించిన ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం నుంచి బస్సు హైదరాబాద్ వెళ్తుండగా గ్రామ శివారులోని తన ఇంటి వద్ద బస్సు ఆపమని కోరగా డ్రైవర్ బస్సు నిలిపాడన్నారు. ఎంతసేపైనా కుటుంబ స భ్యులు బస్సు ఎక్కడానికి రాకపోవడంతో ప్యాసింజర్లు ఇప్పందులు పడుతున్నారని డ్రైవర్ బస్సును ముందుకు కదిపాడు. దీంతో తాడూరి రాజేశం బస్సుకు అడ్డు వచ్చి డ్రైవర్‌ను బూతులు తిడుతూ విధులకు ఆటంకం కలిగించడంతో డ్రైవర్ బస్సును పోలీస్ స్టేషన్‌కు తరలించి ఫిర్యాదు చేశాడని తెలిపారు. డ్రైవర్ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కొబ్బరికాయల బహిరంగ వేలం

ముస్తాబాద్, సెప్టెంబర్ 22 : మండల కేంద్రంలోని శ్రీశివకేశవ ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు కొబ్బరికాయల వేలాన్ని ఆదివారం చైర్మన్ ఎస్సాని దేవయ్య పాలక వర్గం ఆధ్వర్యంలో నిర్వహించారు. వేలంలో కొబ్బరికాయలకు రూ.2,81 116, గ్రామంలో బ్రెడ్ విక్రయాలకు రూ.1.70 లక్షలు పలికినట్లు ఆలయ కమిటీ తెలిపింది.

అనారోగ్యంతో రిటైర్డ్ ఎంఈవో మృతి

పరశురాములు గౌడ్ (ఫైల్)

ముస్తాబాద్ సెప్టెంబర్ 22 : పోతుగల్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఈవో బత్తిని పరశురాములు గౌడ్ ఆదివారం రాత్రి మృతి చెందారు. సిద్దిపేట దవాఖానలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. ఉపాధ్యాయుడిగా సుదీర్ఘకాలం పనిచేసి ప్రశంసలు అందుకున్నారు. పరశురాములుగౌడ్ మృతిపై ఉపాధ్యాయ సంఘాల నాయకులతోపాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు సంతాపం ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో టీజేఏసీ అధ్యక్షుడిగా ఉద్యమాన్ని ముందుకు నడపడంలో కీలకపాత్ర పోషించారు. ఆయనకు భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తెలున్నారు.

యువకుడి ఆత్మహత్య

చందుర్తి సెప్టెంబర్ 22: ఓ కుటుంబంతో అంతర్గతంగా జరిగిన గొడవతో మనస్తాపం చెందిన యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసకున్నాడు. గ్రామస్తులు, పోలీసుల వివరాల ప్రకారం, చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన యువకుడు సూత్రం ఆంజనేయులు (22) గ్రామానికి చెందిన ఓ కుటుంబంతో అంతర్గతంగా జరిగిన గొడవతో మనస్తాపం చెందాడు. ఈ క్రమంలో ఇంట్లో రేకుల షెడ్డుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యువకుడి మృతితో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. ఆంజనేయులు తల్లి రాజవ్వ ఫిర్యాదు మేరకు ఆరుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ బాబు తెలిపారు.

రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

క్యూలైన్లో దర్శనం కోసం నిలబడ్డ భక్తులు

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 22: వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయం ఆదివారం సెలవురోజు కావడంతో భక్తులతో రద్దీగా కనిపించింది. వేకువజామున నే భక్తులు స్వామివారి ధర్మగుండంలో పవిత్ర స్నానాలు చేశారు. కల్యాణకట్టలో తమ పిల్లలకు భక్తిశ్రద్ధలతో తలనీలాలను సమర్పించుకున్నారు. క్యూలో వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. రాజన్నను దాదాపు 10వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని, సుమారు రూ.8లక్షలకు పైగా ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు.

రేపు రాజన్న హుండీ లెక్కింపు

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 22 : వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వరస్వామివారి హుండీ లెక్కింపు రేపు మంగళవారం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వినోద్‌రెడ్డి తెలిపారు. ఆలయ ఓపెన్‌స్లాబ్‌పై ఉదయం 8 గంటలకు నిర్వహించే ఈ లెక్కింపులో ఆలయ ఉద్యోగులు, సిబ్బంది విధిగా హాజరుకావాలని వారు వెల్లడించారు.

కోడెమొక్కు చెల్లించుకుంటున్న భక్తులు

బయోమెట్రిక్ విధానాన్ని రద్దు చేయాలి

- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు

వేములవాడ : అమరవీరుల స్తూపం వద్ద మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాములు

వేములవాడ, సెప్టెంబర్ 22 : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే కార్మికుల గుర్తింపు కార్డుకు బయోమెట్రిక్ విధానాన్ని రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు అన్నారు. ఆదివారం పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద ఆయన మాట్లాడుతూ, భవన రంగంలో పనిచేసే కార్మికులకు బయోమెట్రిక్ విధానంతో వేలిముద్రలు పడడం లేదన్నారు. సిమెంట్, మట్టి పనులు చేసే కార్మికులకు బయోమెట్రిక్ విధానంతో ఇబ్బందులు ఎదురువడమే కాకుండా గుర్తింపు లేకుండా పోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. 1996 లో కొట్లాడి సాధించుకున్న కార్మిక ఉపాధి రంగానికి చెందిన కార్మికుల కోసం చేపట్టిన ప్రక్రియ ప్రస్తుతం ప్రైవేటు రంగంలోకి తరలించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. గతంలో ఉన్న పాత విధానాన్ని అమలుచేసి తప్పనిసరిగా ప్రతి కార్మికుడికీ గుర్తింపు కార్డు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. 20రోజులుగా సాంకేతిక సమస్యతో ఇబ్బందులు పడుతున్నందున తక్షణమే పరిష్కరించాలని ఆయన అధికారులను కోరారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు గాజుల పోశెట్టి, నాయకులు కోరెపు క్రాంతి, కుమ్మరి లక్ష్మణ్, నరసయ్య, ప్రవీణ్, గణేశ్, మల్లేశం, రాజు తదితరులున్నారు.

బైక్ అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

రుద్రంగి, సెప్టెంబర్ 22: మండల కేంద్రంలోని ఇందిరాచౌక్‌లో ఆదివారం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తికి కుక్కల గుంపు అడ్డుగా వచ్చి ఢీకొట్టడంతో కిందపడగా, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన ప్రకారం, కథలాపూర్ మండలం కలికోట గ్రామానికి చెందిన దేవరాజం ద్విచక్ర వాహనంపై చందుర్తి మండలం మల్యాల నుంచి కలికోట గ్రామానికి వెళ్తుండగా ఇందిరాచౌక్ ఏరియాలో కుక్కల గుంపు వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో బైక్ అదుపుతప్పి కిందపడగా, దేవరాజంకు కాలు విరిగింది. బైక్ వెనుక కూర్చొన్న మహిళ లలితకు తీవ్రగాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో వేములవాడలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

హామీని అమలు చేయాలి

గంభీరావుపేట, సెప్టెంబర్ 22: శాసన సభ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీడీ కార్మికుల పింఛన్ పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ నూతన బీడీ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఆదివారం బీడీ కార్మికులతో ఏర్పాటు చేసుకున్న విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచినా బీడీ కార్మికుల పింఛన్ పెంపుదలపై ఇచ్చిన హామీ అమలు చేయలేదన్నారు. ఇక్కడ కార్మిక సంఘ సభ్యులు ఐరేని రాజేందర్, హసన్, బాలరాజు తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఐపీఎస్ అధికారి రాంరెడ్డి

వీర్నపల్లి, సెప్టెంబర్ 22: ప్రమాదవశాత్తు ఈజీఎస్ గోడ కూలీ (నేమ్‌బోర్డు) మండలంలోని సీతారాంనాయక్ తండాకు చెందిన బానోతు లక్ష్మి శనివారం మృతి చెందిన సంఘటన తెలిసిందే. బాధిత కుటుంబ సభ్యులను ఐపీఎస్ అధికారి భూక్యా రాంరెడ్డినాయక్ ఆదివారం సాయంత్రం పరామర్శించారు. లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఘటన గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. జీవనోపాధి నిమిత్తం పశువులను పోషిస్తూ ప్రమాదవశాత్తు గిరిజన మహిళ మరణించడం బాధాకరమన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ రవినాయక్, నేతలు విఠల్, రాజు, తదితరులున్నారు.

బస్సులో మరిచిపోయిన బ్యాగ్ అప్పగింత

బ్యాగ్‌ను ప్రయాణికునికి అందజేస్తున్న ఆర్టీసీ అధికారులు

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 22: వేములవాడ ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికుడు బట్టల బ్యాగ్ మరిచిపోగా తిరిగి అందజేశారు. వివరాల్లోకి వెళితే వేములవాడ ఆర్టీసీ బస్సులో సిరిసిల్లకు చెందిన విష్ణు సిరిసిల్లలో ఎక్కి హైదరాబాద్ జేబీఎస్ వద్ద దిగిపోయాడు. కాగా తన వెంట తీసుకవచ్చిన బ్యాగ్‌ను బస్సులోనే మరిచిపోవడంతో విషయాన్ని వేములవాడ డిపో మేనేజర్‌కు ఫోన్ ద్వారా సమాచారమిచ్చాడు. బస్సు డ్రైవర్ ప్రభాకర్ ఆ బ్యాగ్‌ను జాగ్రత్తగా తిరుగు ప్రయాణంలో వేములవాడ బస్‌స్టేషన్లో అప్పజెప్పగా, బ్యాగ్‌ను విష్ణుకు అందజేశారు. బస్సులో పోయిన బ్యాగ్‌ను అందజేసిన ఆర్టీసీ డ్రైవర్ ప్రభాకర్‌ను డిపో మేనేజర్ అభినందించారు.

పోచమ్మ ఆలయానికి విరాళం అందజేత



ఆలయానికి విరాళం అందజేస్తున్న దాతలు

కోనరావుపేట, సెప్టెంబర్ 22: మండలంలోని కొలనూర్ గ్రామంలో పోచ మ్మ ఆలయ నిర్మాణానికి వీరబోయిన తిరుపతి యాదవ్ రూ.21116, తాళ్లపల్లి విజయ్‌గౌడ్ రూ.11116, ట్రాక్టర్ యూనియన్ సంఘం రూ.15 వేలు, జవ్వాజి శ్రీనివాస్ గౌడ్ రూ.1016, వెంగళ నాగరాజు గౌడ్ రూ.వెయ్యి విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఎన్నిక



శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులను సన్మానిస్తున్న సభ్యులు

ముస్తాబాద్ సెప్టెంబర్ 22 : మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల సమావేశం మండలాధ్యక్షుడు నర్మాల సద్గుణచారి, కల్వకోట రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం ఆలయంలో జరిగిన సమావేశంలో నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా ఓరుగంటి తిరుపతి, వైస్ చైర్మన్‌గా సుంకోజు సత్యనారాయణ, కల్వోజు గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా బంగ్రోతు విశ్వనాథం, కార్యదర్శిగా దుంపేటి శ్రీనివాసచారి, మంత్రి వెంకటాచారి, సహాయ కార్యదర్శిగా మెతుకు నరసింహచారి, మారేపు అశోక్ చారి, కోశాధికారిగా ఓరుగంటి బ్రహ్మచారితోపాటు ఆలయ ధర్మకర్తలను ఎన్నుకున్నారు. నూతన కమిటీని డాక్టర్ చింతోజు రాజారాంతోపాటు సంఘ సభ్యులు సన్మానించారు.